

2లో...

## మంచు కురిసే వేళలో..

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 05 ప్రభాతవార్త

నేరేడుచర్లలో సోమవారం ఉదయం దట్టమైన మంచు వ్యాపించి అహ్లాదప రిచింది. రహదారులు, గృహాలు మొత్తం మంచుతో నిండిపోయాయి. వాకింగ్‌కు వెళ్లేవారు, పాదచారులు, మంచు వలన ఆహ్లాద వాతావరణంలో ఉత్సాహమైన అనుభూతిని పొందారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 06, డిసెంబర్ 2022 | 16 పేజీలు








2 లో..

# పని భారం

జనాభాకనుగుణంగా నియామకానికి నోచని మల్టీపర్పస్ వర్కర్లు

నిధుల కొరతతో నియామకానికి ఆసక్తి చూపని సర్పంచ్‌లు

గ్రామాల్లో భారంగా పనులు

నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామాల్లో జనాభాకనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వర్కర్లే పనులన్నీ పూర్తి చేయాలంటే భారంగా పరిణమించింది. కొత్తగా మల్టీపర్పస్ వర్కర్లను నియమించేందుకు సర్పంచ్‌లు అంతగా ఆసక్తి చూపడం లేదు. నిధుల కొరతతో ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క మల్టీపర్పస్ వర్కర్‌ను నియమించాలంటే నెలకు రూ. 8500 వేతనం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం సర్పంచ్‌లు పలు అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక అప్పులపాలైన నేపథ్యంలో మల్టీపర్పస్ వర్కర్ల నియామకానికి వెనుకంజ వేస్తున్నారు. దీంతో గ్రామాల్లో పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలంటే తలకు మించిన భారంగా పరిణమించింది.

భూమిని నిస్సారం కాకుండా..

# కాపాడుకోవాలి

కలెక్టర్ పమేలా సత్పతి

భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త : ప్రాణకోటికి ఆధారమైన భూమిని నిస్సారం కాకుండా కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్, న్యూ డైమెన్షన్ విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా భువనగిరి ఖిలా వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమిని కాపాడుకోవాలని, భూమిపై నివసిస్తున్న జంతు, వృక్ష, ప్రాణకోటికి ఆదారమైన భూమిని నిస్సారం కాకుండా కాపాడుకోవడంలో ప్రతీ ఒక్కరూ తమ వంత కృషి చేయాలన్నారు. మితిమీరిన క్రిమి సంహారక మందులు, ఎరువులు, పరిశ్రమల



2లో...

కొండమడుగు అభివృద్ధికి అడ్డుగా మారిన..

# రసాయన పరిశ్రమలు

తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం

బీబీనగర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త : కొండమడుగు పరిధిలోని రసాయన పరిశ్రమలు అభివృద్ధి అడ్డుగా మారాయని మానవ మనుగడకు పెను ప్రమాదకరంగా మారిన రసాయన పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు పరిధిలోగల రసాయన పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ గత 32 రోజులుగా కాలుష్య

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం కోసమే

## కేసీఆర్ జన్మించారు

ఏపీ రవాణా శాఖ మంత్రి విశ్వరూప్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 5 ప్రభాతవార్త యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పునర్నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ నిర్మాణం కోసమే జన్మించారని ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ తెలిపారు. సోమవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆయన కుటుంబ సబ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తనకు గుండె



2 లో..

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో దాగిన

## ప్రతిభను వెలికితీస్తాయి

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కేశవ్ పాటిల్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్

సూర్యాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త

విద్యా వైజ్ఞానిక ప్రదర్శలు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీస్తాయని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ , జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి ప్రజ్వలన చేసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి,



# ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ధరణితో పేద ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. ధరణి రద్దు చేయాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. భూరికార్డుల సవరణ పేరుతో తెలంగాణ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి పేదలు సాగు చేసుకుంటున్న భూమిపై హక్కు లేకుండా చేసిందని విమర్శించారు. టిపిసిసి సభ్యులు దుబ్బాక నర్సింహారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పేదలకు శాపంగా మారిందన్నారు. ధరణితో ధనికులకే లాభం తప్ప పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. సిఎం కెసిఆర్ మాటలు పిట్టల దొరను తలపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని పూర్తిగా రద్దు చేయడంతో పాటు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు రైతు బంధు, రైతుభీమా ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మారులు చేర్పులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి, కొండేటి మల్లయ్య, చల్లమల్ల కృష్ణారెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్, గుమ్మల మోహన్‌రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, తండు సైదులుగౌడ్, అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, బిఎల్ఆర్, ముదిరెడ్డి నర్సి రెడ్డి, మాధవి, జిల్లపల్లి పరమేష్, బొంత వెంకటయ్య, రాజా రమేష్ యాదవ్, ఆదిమల్ల శంకర్, మేకల ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విఎన్ స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త



అమరజీవి మల్లు వెంకటనర్సింహారెడ్డి జీవిత స్ఫూర్తితో మరిన్ని ప్రజ ఉద్యమాలను ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం కామ్రేడ్ విఎన్ 18వ వర్ధంతి సభను సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. పోరాట విరమణ అనంతరం కామ్రేడ్ మల్లు స్వరాజ్యంతో వివాహం అయ్యిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూములు పంచిన వాటిని వ్యవసాయ భూమికి పట్టాలు ఇచ్చే వరకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు సమరశీలంగా నడిపారన్నారు. ఆ పోరాట స్ఫూర్తితోనే నేడున్న ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను వెలికితీసపపి ఆ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలను నిర్వర్తించారని గుర్తు చేశారు. అదే విధంగా జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం, రైల్వే సాధన కోసం అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. నాటి సమస్యలు నేటికీ పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు. ఆయన జీవితం మొత్తం ప్రజా ఉద్యమాలకే అంకితం ఇచ్చారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల కోసం యావత్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, కొండేటి నాగిరెడ్డి, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, సిహెచ్. లక్ష్మీనారాయణ, నాయకులు మహ్మద్ సలీం, గంజి మురళీధర్, నన్నూరు వెంకట రమణారెడ్డి, అనంతుల శంకరయ్య, నరిస రెడ్డి, మల్లం మహేష్, వి. నారాయణరెడ్డి, తుమ్మల పద్మ, భూతం అరుణ, పందిరి శ్యాంసుందర్, ఆకారపు నరేష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ టెండర్లు వెంటనే పూర్తి చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ గార్డులకు కొత్త టెండర్లు వెంటనే పూర్తి చేసి వేతనాలు పెంచాలని ఎఐటియుసి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ టెండర్ కాలపరిమితి ముగిసి రెండు సంవత్సరాలు దాటుతున్నా నేటికీ కొత్త టెండర్లు పూర్తి చేయకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టెండర్ల ప్రక్రియ ప్రారంభమైన నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో టెండర్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం నెలకొన్నదన్నారు. సంవత్సరాల తరబడి కాలపరిమితి ముగిసినా పాత టెండర్లనే కొనసాగించడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే కార్మికులకు ఇస్తున్న జీతాలు ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. జీవో నెంబర్ 60 అమలు చేసి కొత్త వేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో టెండర్లు వెంటనే పూర్తి చేసి కార్మికులను ఆదుకోవాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. కార్మికులకు చట్టపరంగా రావాల్సిటువంటి పిఎఫ్, ఈఎస్ఐ, ప్రభుత్వ సెలవులు ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లమ్మ, పద్మ, సబిత, మౌలాభి, జయమ్మ, శ్రీదేవి, భాగ్యమ్మ, మల్లిక, విజయ, నాగమణి, ఉషమ్మ, యాదమ్మ, రజియా, సైదాభీ, పార్వతమ్మ, పావని, ఇందిర, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు

మునుగోడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధిలోని పలివెల రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సుదగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ భూసారం పెంచుకోవడం గురించి, భూసార పరీక్ష చేయించుకోవడం వలన వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు ఎంత మోతాదులో వాడుకోవాలో తెలుస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల బాలరాజు, ఎంపిటిసి చెరుకు కృష్ణయ్య, వ్యవసాయ విస్తరణాధికారి తేలుకుంట్ల వెంకటేష్, వార్డు సభ్యులు ఆనగంటి కృష్ణ పాల్గొన్నారు.



# టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
# ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

శాలిగౌరారం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



తెలంగాణ అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే సాధ్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఇటుకలపహాడ్, తక్కెళ్లపహాడ్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు నల్లగొండ పట్టణంలోని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ నివాసంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అందుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వారి ఆశీర్వాదంతోనే ఇప్పటికే రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చినట్లు వివరించారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు భారీ మెజార్టీ కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, మామిడి సర్వయ్య, గంట శంకర్, స్వప్న నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నిడమనూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. వివిధ కారణాలతో అనారోగ్యాలకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది లబ్దిదారులకు రూ. 5,58,000 చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయనిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్బాంధవుడిగా ఆదుకుంటుందన్నారు. మానవతా దృక్పథంతో సీఎం కెసిఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఉన్నం చిన్న వీరయ్య, జంగిలి రాములు, అర్వ స్వాతి అశోక్, మేరెడ్డి వెంకటరమణ, మండలి సునీత, సింగం రామలింగం, భాస్కర్, జీవనరావు, కేశ శంకర్, వెంకట్రాములు, మహేష్, బ్రహ్మన్న, లబ్దిదారులు పాల్గొన్నారు.

# జాతీయ పతక విజేత సింధుకు ఘన సన్మానం

మర్రిగూడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



జాతీయ స్థాయి తాంగ్‌తా పోటీల్లో పతకం సాధించిన మండల కేంద్రానికి చెందిన వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్ కుమార్తె కట్కూరి సింధు, కోచ్ రాజును సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింధు మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, మునుగోడు నియోజకవర్గానికి మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీష్, గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, మర్రిగూడ సహకార సంఘం చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, టిఆర్ఎస్ నాయకులు పందుల రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వృత్తిక దినోత్సవం

*డిండి, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని గుండ్లపల్లిలోని నాలుగు రైతు వేదికలలో నేల యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమ ముఖ్య ఉద్యేశం, ఆహార భద్రత, ఆరోగ్యకరమైన పర్యావరాల వ్యవస్థలు మరియు మానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారులు రైతులకు పలు సలహాలను, సూచనలను అందజేశారు. మనకున్ననేలలో సేంద్రీయ కార్బన శాతం తక్కువగా ఉన్నందున పచ్చిరొట్ట ఎరువులు వాడాల్సిందిగా సూచించారు. అదేవిధంగా సూక్ష్మపోషకాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వావిల్‌కోల్ సర్పంచి



దామోదర్‌రావు, ఉపసర్పంచి చంద్రారెడ్డి, సింగరాజుపల్లి సర్పంచి రవీందర్‌రావు, మండల వ్యవసాయాధికారి ఎం.హేమలత, ఎఇఓలు కె.రాజు, పరమేశ్వరి, సాయితేజ, కె.వెంకటేష్, రైతులు తూము అంతిరెడ్డి, గోలరాజు, కదారి సత్యనారాయణ, తోటపల్లి నర్సింహ పాల్గొన్నారు.

## రైతు వేదికను ఆకస్మీకంగా సందర్శించిన

**రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ**

*కట్టంగూర్,డిసెంబర్ 5 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని రైతు వేదికను సోమవారం రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్‌రావు ఆకస్మీంగా సందర్శించారు. ఈసందర్భంగా రైతు వేదికకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ నిర్వహించినటువంటి సమావేశంలో గౌరవ సెక్రటరీ పాల్గొని రైతులకు నేల యొక్క మట్టి యొక్క ప్రాముఖ్యతను వివరించి అందరితోటి పంట నమోదు సంబంధించిన రైతుబీమా, రైతు బంధుకు సంబంధించి అన్ని వివరాలు కూలంకశంగా అడిగి తెలుసుకున్నారు. రైతు వేదికలో నిర్వహిస్తున్నటువంటి ప్రధానమంత్రి కిసాన్‌కు సంబంధించి



ఈకెవైసిని పరిశీలించారు. రైతు వేదికకు సంబంధించి సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్,ఎఇఓ కె.పరుశురాములు, రైతులు పాల్గొన్నారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

*కట్టంగూర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

అప్పుల బాధకు రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కురుమర్తిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, కుటింబికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన చల్లా చంద్రయ్య(45) తనకు ఉన్న భూమితోపాటు సుమారు 15ఎకరాల భూమి గ్రామస్తులవద్ద నుంచి కౌలుకి తీసుకుని వరి,పత్తి,మిరపపంట సాగు చేస్తూ, గ్రామస్తుల వద్ద సుమారు రూ.15లక్షలవరకు అప్పులుచేసి పంట పెట్టుబడి పెట్టగా, గత కొంతకాలముగా పంటలు సరిగా పండక చేసిన అప్పులు ఎలా తీర్చలో అనే మానసిక వేదనతో తన ఇంటిలో క్రిమిసంహారక మందు తాగగా చూసిన కుటుంబసభ్యులు నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా చికిత్స



పొందుచూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈమేరకు మృతుని భార్య సరోజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నుట్లు హెడ్‌కానిస్టేబుల్ టి.రాంమోహన్ తెలిపారు.

## అతిగా రసాయన ఎరువులు వాడితే అనర్థమే

*దామరచర్ల డిసెంబర్ 05 ప్రభాతవార్త*

వ్యవసాయంలో మితి మీరిన రసాయనిక ఎరువుల వాడకం వలన భవిష్యత్‌లో అనర్థం తప్పదని మండల వ్యవసాయాధికారి పార్వతి చౌహాన్ అన్నారు. సోమవారం ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా స్థానిక రైతు వేదికలో రైతులకు మట్టి యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందులు మితి మీరి వాడటం వలన రాబోయే రోజుల్లో పంట భూములు సారం కోల్పోవడమే గాక కర్బన శాతాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని దీనిని అరికట్టేందుకు రైతులు సాధ్యమైనంత వరకు సేంద్రియ ఎరువులు వాడుకోవాలని సూచించారు.



వ్యవసాయ భూముల్లో మట్టి నమూనాలను సేకరించి సారాన్ని పరిశీలించి ఎప్పటికపుడు రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆంగోతు లలిత, వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలి

*దామరచర్ల డిసెంబర్ 05 ప్రభాతవార్త*

గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు (ఆశాలు)కు పని భారం తగ్గించాలని సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ కోరారు. స్థానిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని, 32 రకాల రిజిస్టర్‌లు రాసేందుకు వారికి ఆర్థిక భారం ఉందని దానిని తగ్గించేందుకు ప్రభుత్వం నిధులు చెల్లించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.10 వేలుగా, కనీస వేతనం రూ.26 వేలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మ ండల వైద్యాధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, జయమ్మ, ఎస్‌కె.సుభానీ, శారద, పద్మ, ఉమ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నూతన్‌కల్‌లో ఆరోగ్య సిబ్బందిపై కేసులు విరమించుకోవాలి

*తిరుమలగిరి డిసెంబర్ 05 ప్రభాతవార్త*

నూతన్‌కల్‌లో ఆరోగ్యకేంద్ర పరిధిలో శిశువు మృతి చెందిన ఘటనలో డాక్టర్, సిస ్టర్, ఆశ కార్యకర్తలపై పెట్టిన కేసులు వెంటనే విరమించుకోవాలని తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సోమవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా.ప్రశాంత్‌బాబు మా ట్లాడుతూ టీకా వేయడం వలన ఎట్టి పరిస్థితుల్లో శిశువు మృతి చెందదని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పై పెట్టిన కేసులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో సిహెచ్‌వో బిచ్చునాయక్, ప ల్లె దవాఖానా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొనా న్నరు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్‌ల పంపిణీ

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఎంజెపిటి బిసి వెల్ఫేర్ స్కూల్, కళాశాల అప్పాజీపేట, మునుగోడు, చందుపట్లలో శానిటరీ ప్యాడ్‌లను పంపిణీ చేసిశారు. ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా రీయూజబుల్ శానిటరీ ప్యాడ్‌ల ఉపయోగాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్‌బీఐ ఆర్‌ఎం జి.విజయ్‌కుమార్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ పుష్పలత, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ శ్రీమతి సుభద్ర, ఆర్‌సీఓ నల్గొండ శ్రీమతి షకీనా, ఎల్‌డీఎం శ్రామిక, ప్రిన్సిపల్ ఎల్లయ్య, హెచ్‌ఆర్ మేనేజర్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా**

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ భాస్కర్ రావులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల సిబ్బంది వెంట వెంటనే వారికి సమాధానాలు పంపి పరిష్కారం దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉండాలన్నారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ డిపార్ట్మెంట్లకు మొత్తం కలిపి (44) దరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు.

## ఏకలవ్య భవనానికి ఏర్పాట్లు

*కట్టంగూర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ ఎరుకల సంఘం (కుర్రు)కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పరడ గ్రామంలో ఏకలవ్య కమ్యూనిటీ హాల్‌ను త్వరలోనే నిర్మించనున్నట్లు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ తెలిపారు. ఈమేరకు సోమవారం 1000 గజాల్లో భూమినీ పరిశీలించి జెసిబితో స్థలాన్ని చదును చేశారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షుడు కోనేటి వెంకన్న, జిల్లా నాయకుడు కోనేటి పెద్దతమ్మయ్య, పరడ గ్రామ అధ్యక్షుడు.కోనేటి ఎల్లయ్య,ఉపసర్పంచి మాంద్ర బిక్షం,వార్డునెంబర్ బద్దం నరసింహ, కోనేటి యాదగిరి .కోనేటి చిన్నతమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల,05,డిసెంబర్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావుని సోమవారం ప్రగతిభవన్‌లో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కలిశారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలో రోడ్లు , డ్రైనేజిల నిర్మాణానికి కోటి రూపాయలు కేటాయించాలని కోరినట్లు , అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, వారం రోజుల్లో నిధులు మంజూరుకు హామి ఇచ్చారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మీడియాకు



వెల్లడించారు. చిట్యాల మున్సిపాలిటీతోపాటు నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి తన పూఇర్తసహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

## ప్రపంచ మట్టి దినోత్సవం

**చండూర్ రూరల్, 05,డిసెంబర్,ప్రభాతవార్త:**

ప్రంపచ నేలదినోత్సవం సందర్భంగా భూసార పరరక్షణపై వ్యవశాఖ ఆధ్వర్యంలో రైతులకు సోమవారం మండలంలోని కస్తాల గ్రామంలోని రైతు వేదిక వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి చందూరుమండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పల్లె కళ్యాణి రవి, మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నేలతల్లిని సజీవంగా ఉంచుదాం, వేల జీవ వైవిధ్యాన్ని కాపాడుతాం అనే నేపధ్యంలో ఈ సంవత్సర ప్రంపచ నేలదినోత్సవాన్ని జరుపుతున్నారని, సకల జీవకోటికి నేల ఆధారమని , అటువంటి నేలను కాపాడుకోవడం అందరి బాధ్యత అన్నారు. రసాయన ఎరువులు, కీటక నాశకాలను విచ్చలవిడి వాడకంవల్ల జీవవైవిద్యం దెబ్బతింటుందని అన్నారు. రైతు సోదరులు పంటల మార్పిడి , సేంద్రీయ వ్యవసాయానికి మొగ్గుచూపాలని, అదేవిదంగా వ్యవసాయానికి అనుబంధ రంగాలైన పశుపోషణ, కోళ్లపెంపకం చేపట్టాలని, వాటిద్వారా వచ్చే పెంట జీవ ఎరువులుగా వాడవచ్చని తెలిపారు. దీంతో భూసారం , పోషకాల సమతుల్యత కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమస్వయసమితి సభ్యులు కోడి వెంకన్న, సేవా సహకార సంఘం వైస్‌చైర్మన్ జి. శ్రీను, కస్తాల ఉపసర్పంచ్ జి. వెంకన్న. చండూరుక్లస్టర్ ఏఈవో జి. జ్యోతి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు బి. వెంకటేశ్, కె. ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



# భూసార పరిరక్షణ పద్దతులు పాటించాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రైతులు భూసార పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపిపి చింతా కవితారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మృతికా ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చిమిర్యాల రైతు వేదికలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు నేల ప్రాముఖ్యత, భూసార నిర్వహణ, రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్దతులు, భూసారాన్ని పరిరక్షించడంలో రైతులు నిర్వహించాల్సిన పాత్ర తెలియజేశారు. రైతులు అవలంబిస్తున్న పద్దతుల వలన భూసారం క్షీణించి పోతుందన్నారు. భూసార పరిరక్షణ కోసం ఎరువుల వాడకం, అంతర పంటలు, అవసరాన్ని బట్టి పురుగు, తెగుళ్ల మందుల వాడకం, పంట అవశేషాల నిర్వహణ, సేంద్రీయ, జీవన ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. జీవామృతం తయారీ విధానం గురించి వివరించారు. అదే విధంగా మండలంలోని గుడిబండ, కాపుగల్లు రైతువేదికల్లో ప్రపంచ మృతికా దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పాలెం రజిని, సర్పంచ్ కొండా



శైలజ, ఎంపిటిసి క్రాంతికుమార్, కలకొండ బాలకృష్ణ, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, పుల్లయ్య, ఏఈవో ఝాన్సీ, సేంద్రీయ వ్యవసాయ రిసోర్స్ పర్సన్ గోపి, రైతులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే ఆరోగ్యం

**కోదాడ రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యానికి మించిన ఐశ్వర్యం లేదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి వ్యక్తికి శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడలు, వ్యాయామం తప్పనిసరి అన్నారు. అన్ని రకాల వ్యాధులు అదుపులో ఉండడానికి నడక తప్పనిసరి అన్నారు. పూర్వీకులు నిత్యం శారీరక శ్రమ చేస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకున్నారన్నారు. మైదానంలో ఉదయం, సాయంత్రం నడక ద్వారా శారీరక శ్రమతో పాటు చల్లని గాలి శ్వాసించడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. కరోనా సమయంలో వెంటిలేటర్లపై గాలిని కొనుక్కోవాల్సి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో వాకర్స్ క్లబ్ ఏర్పాటు చేసుకుని కుటుంబ సభ్యుల మధ్య అనురాగం మాదిరిగా ఇక్కడికి వాకింగ్‌కు, ఆటలకు వచ్చే వారంతా ఐకమత్యంగా ఉండడం అభినందనీయమన్నారు. వాకర్స్ క్లబ్ పక్షాన వాలీబాల్ జాతీయ



క్రీడాకారుడు పంది కళ్యాణ్ పాఠశాల మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మైసా రమేష్, వాకర్స్ క్లబ్ సభ్యులు పంది కళ్యాణ్, చలిగంటి రామారావు, ఈదుల కృష్ణయ్య, బాషుమియా, గట్ల నర్సింహరావు, పాస్టర్ యేసయ్య, డిసిసిబి డైరెక్టర్ కందరబోయిన వీరస్వామి, శ్రీను, బాగ్దాద్, తాజ్, నిరంజన్‌రెడ్డి, క్రీడాకారులు, వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు ఎంపికైన గాదె సంజన

**అనంతగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డి పోటీలకు ఎంపిక జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ ఎ ంపికలో భాగంగా మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గాదె సంజన సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డి కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ రామచంద్రగౌడ్ తెలిపారు. ఎంపికైన జట్లు మంచిర్యాలలో ఈ నెల 16 నుండి 19వ తేదీ వరకు 32వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జిల్లా కబడ్డి అసోసియేషన్ వారు సన్మానించారు. నామా నర్సింహరావు, రవీందర్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## గొర్రెల, మేకల లబ్ధిదారులకు అవగాహన



**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 05, ప్రభాతవార్త:**

గొర్రెల, మేకల లబ్ధిదారులకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండలంలోని గర్కనెట్‌తండాలో గొర్రెలు, మేకల లబ్ధిదారులకు జిల్లా పశుసంవర్ధక శాఖ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై మాట్లాడారు. గొర్రెలు, మేకలు జాతి జెన్యు అభివృద్ధి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు గొర్రెలు, మేకల పట్ల ప్రతి ఒక్కరూ పశువైద్యులు నిర్ధారించే నియమ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ భగవాన్‌నాయక్, జడ్పీటీసీ అంగోతు సూర్యభాష్యానాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, సహాయ అధికారి, మండల పశువైద్యాధికారి అజ్మీర కేశవ్, స్థానిక సర్పంచ్ బి. కైక బిచ్చ, ఎంపీటీసీ ఎస్. రాకేష్, స్వామినాయక్, జ్యోతి రామకృష్ణనాయక్, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, కిషోర్, మాజీ మండల అధ్యక్షులు బివి రమణరాజు, కొత్తపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ దేశ్యా, బాలునాయక్, శంకర్‌నాయక్, అధికారులు తదితరులు ఉన్నారు.

## మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

**పెద్దవూర, డిసెంబర్ 5 ప్రభాతవార్త:**

మనస్థాపానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని జైరాంతండాలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజున పెద్దవూర మండలం జైరాంతండాలో రమావత్ శ్రీను అనే వడ్ల వ్యాపారికి, అదే గ్రామానికి చెందిన రమావత్ లాలు అను వారికి వడ్లు కొనుగోలు డబ్బుల విషయంలో ఉదయం పూట గొడవ జరిగింది. అట్టి గొడవో లాలు కుటుంబ సభ్యులు శ్రీనుపై అతని భార్యపై



చేయి చేసుకున్నారు. అట్టి విషయంలో తీవ్ర మనస్థాపానికి గురియైన శ్రీను నిన్న రాత్రి అందాజ 11.30గంటల సమయంలో తన ఇంటి సమీపంలో పురుగుల మందు తాగి ఆత మ్రహత్య పాల్పడిన్నారు. అతని కుటుంబ సభ్యులు మిర్యాలగూడ హాసి ్పటల్‌కి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తెఉన్నారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## ఫుడ్ కోర్టు ప్రారంభం

**నల్లగొండ టౌన్, 05,ప్రభాతవార్త:**



నల్లగొ ండ పట్ట ణంలోని 48వ వార్డు శివాజినగర్‌లో ఏర్పాటు చేసిన మచ్చ ఫుడ్‌కోర్టును సోమవారం మున్సిపల్ కౌన్సిలర్లు యామా కవిత దయాకర్, గడిగె హిమబిందు శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాపేక్షకాకుండా ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యామా దయాకర్, గడిగె శ్రీనివాస్, పరుశురాం, శ్రీవాణి, ఉదయ్‌కిరణ్, భరత్, కాసం శేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో సూర్యాపేటకు చెందిన రిటైర్డ్ టీచర్ రువ్వా జలజ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమానికి గ్రైండర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా దాత జలజ మాట్లాడుతూ అనాథ శరణాలయానికి తన వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు దీవెనలతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలన్నారు. భవిష్యత్‌లో తమ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సునీల, సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ, నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, నీలమ్మ, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరిరక్షణ రైతుల భాధ్యత

*నడిగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

నేలల సంరక్షణ, భూసార పరిరక్షణకు రైతులంతా కృషి చేయాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని రత్నవరం గ్రామంలో ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మానవాళి ప్రగతికి దోహదపడే సారవంతమైన నేలల సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేలలను సహజసిద్ధంగా పునరుద్ధరించుకోవాలన్నారు. సేంద్రీయ ఎరువులను వినియోగించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువులు, జీలుగులు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తాయన్నారు. భూమిలోని పోషకాల విలువలను ఎలా గుర్తించారో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, కృష్ణ, మండల




వ్యవసాయశాఖ అధికారి ఎం. రాజగోపాల్‌రావు, రైతుబంధు కోఆర్డినేటర్ కొల్లు వీరయ్య, ఏఈవోలు మౌనిక, రాజుల కృష్ణమూర్తి, సంజీవరెడ్డి, పిచ్చయ్య, వినోద్, రేష్మ, శ్రీనివాసరెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు ఆదర్శం కావాలి

*నడిగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారి ఆశయాలు ఆదర్శం కావాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్ల ంకొండ సత్యనారాయణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సోమవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఎం నాయకులు మల్లు వెంకటనర్సింహారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మట్టి మనుషులతో సాయుధ పోరాటం నిర్వహించిన వీరుడు వెంకటనర్సింహారెడ్డి అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఉద్యమించాలన్నారు. ఈ



కార్యక్రమంలో నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, అంజయ్య, వెంకన్న, కృష్ణ. శ్రీను, రామయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను సంరక్షించాలి

*నడిగూడెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కేశవాపురం - మోతె వెళ్లే రహదారికి ఇరువైపుల ఉన్న వేపచెట్లు ఎండిపోతున్నందున సంరక్షణ చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. సోమవారం ఎండిపోయిన చెట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. హరితహారంలో భాగంగా ఎన్నో మొక్కలను నాటి సంరక్షిస్తున్న నేపథ్యంలో చెట్లు కూడా దెబ్బతినకుండా చూడాలని కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎల్లయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

ప్రజావాణిలో వచ్చిన ఆర్జిలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 32 ఫిర్యాదులను ప్రజల నుండి అందుకున్నారు. వీటిలో రెవెన్యు శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 2, మున్సిపాలిటి 2, విద్యావాఖ, లాండ్ సర్వే, ఆర్టిసి, జిల్లా పౌర సంబందాల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పోలీస్ శాఖ, నీటి పారుదల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. దనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యు అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూమి సారవంతాన్ని పరిరక్షించుకోవాలి

*మునగాల, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



భూసారవంతాన్ని పరిరక్షించుకోవాలని సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎవో అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్బంగా సోమవారం మండలంలోని ఆకుపాముల, మునగాల, రేపాల, నేలమర్రి రైతు వేదికలలో రైతులకు భూ పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు అవగాహనరాహిత్యంతో భూసారం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రైతులు వినియోగించే ఎరువులు, పురుగు మందుల వినియోగ పద్దతులను అవగాహనతో వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విచ్చలవిడిగా అవగాహన రాహిత్యంతో చేసే పనులతో భూసారం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. రైతులంతా భూసార పరీక్షలు చేయించుకుని దానికి తగిన విధంగా ఎరువులను వినియోగించాలన్నారు. పురుగుల మందుల పిచికారీలో తగు జాగ్రత్తలు పాటించి పంట దెబ్బతినకుండా చూసుకోవాల్సిన భాద్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఉప్పయ్య, ముస్తఫా, భవాని, నాగు, రైతులు వెంకటరెడ్డి, రంగన్న, కొమురయ్య, సత్యం, కాసర్ల వెంకట్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పంపిణీకి సిద్ధం

*అనంతగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పరిధిలోని రైతులకు యాసంగి సీజన్‌కు గాను సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు సొసైటీ చైర్మన్ డేగ బాబు పేర్కొన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాలతో కార్యాలయంలో సంప్రదించి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు పొందాలన్నారు. బయటి మార్కెట్‌లో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని ఆయన సూచించారు.

## రిక్రియేషన్ ఫంక్షన్ హాల్ ఆడిటోరియంను అభివృద్ధి బాటలో నడిపిద్దాం

*కోదాడ టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



ఎల్డర్స్ రిక్రియేషన్ ఫంక్షన్ హాల్ ఆడిటోరియంను అభివృద్ధి బాటలో నడిపిద్దామని అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. సోమవారం పట్టణంలోని నాగుబండి నగర్‌లో గల ఆడిటోరియం మరమ్మత్తుల నిమిత్తం సుమారు రూ. 8 లక్షలతో చేపడుతున్న పనులకు పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఎల్డర్స్ రిక్రియేషన్ సంఘ సభ్యులంతా కలిసి సమన్వయంతో అభివృద్ధి బాటలో నడిచేందుకు తగిన సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు శ్రీపతిరెడ్డి, సంఘ ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి ఎండి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి జైలు శిక్ష

*కోదాడ రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

ఈ నెల 2వ తేదీన మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డులో కోదాడ రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిని తనిఖీ చేస్తుండగా జగ్గయ్యపేటకు చెందిన ఉడుత సాంబశివరావు మద్యం సేవించి ద్విచక్రవాహనాన్ని నడుపుతుండడంతో అదుపులోకి తీసుకుని కోదాడ రెండవ తరగతి న్యాయస్థానం నందు హాజరుపర్చగా జడ్జి సిహెచ్. సత్యనారాయణ నిందితుడికి రూ. 2 వేల జరిమానా, రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఈద్గా ప్రహారీ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

*పాలకవీడు, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



ఈద్గా ప్రహారీ నిర్మాణం కోసం సోమవారం జాన్‌పహాడ్ మజీద్ కమిటీ సభ్యులు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కలవడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రస్తుతానికి రూ. 5 లక్షలు తక్షణమే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా మజీద్‌లో ఇమామ్ గౌరవ వేతనాలు కూడా రాని వారు ఎవరైనా ఉంటే అందరికీ అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేను జాన్‌పహాడ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ పీర్ సాహెబ్, వైస్ సదర్ గన్నె సైదా, సెక్రటరీ సైదులు అమీర్‌సాహెబ్, బాలసైదా, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సైదయ్య, నజీర్, పఠాన్, ముస్తఫా, షరీఫ్, మహబూబ్‌ఆలీ, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

టిపిసిసి రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ధరణి పోర్టల్ పోడు భూమి సమస్య, రైతు రుణమాఫీ, రైతుబంధు మరియు ఇతర రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రైతు క్షేమమే ప్రధాన లక్ష్యమని, రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలు తీసుకువచ్చాయని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకువచ్చిన దరణి పోర్టల్ ద్వారా వందలాది నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పోడు భూముల రైతులు, ధరణి పోర్టల్ బాధితులు రుణమాఫి జరగని రైతులు, రైతుబందు బాధితులు ఎదుర్కొంటున్న వివిద రకాల సమస్యలను తక్షణమే సమావేశాల్లో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, పట్టణ అద్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వలిగొండ ఎంపిపి నూతి రమేష్ రాజ్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, వడిచర్ల లక్ష్మి, కృష్ణా యాదవ్, కైరంకొండ వెంకటేశ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్లూ, జి.రమేష్, అసెంబ్లీ యూత్ అద్యక్షులు అవేజ్ చిస్తి, జిల్లా యూత్ అద్యక్షులు బర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి మహేందర్, వరుణ్, సాల్వేరు ఉపెందర్, పల్లెర్ల యాదగిరి, తాహెర్, చిన్నం శ్రీను, ముత్యాల మనోజ్, తాడూరి నర్సింహ, పిట్టల బాల్‌రాజ్, బర్రె నరేష్, సఫియొద్దిన్ గోరి, పిట్టల బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరికి చెందిన మారపల్లి శేఖర్ యొక్క పాడి ఆవు వ్యవసాయ బావి వద్ద సోమవారం విద్యుత్‌ఘాతంతో మృతిచెందింది. ఈ సందర్భంగా బాధితుడు శేఖర్ మాట్లాడుతూ మృతిచెందిన పాడి ఆవు విలువ రూ.90 వేలు ఉంటుందని అన్నారు.

## ఎస్సి విద్యార్థులకు ఉపకార వేతన రిజిస్ట్రేషన్ అందివ్వాలి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*



షెడ్యూల్ కులాల విద్యార్థులకు సంబందించి ప్రిమెట్రిక్ ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సకాలంలో చేయాలని స్థానిక జిల్లా సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఉపెందర్‌రెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జైపాల్‌రెడ్డి, విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ప్రభుత్వ ఎయిడెడ్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులతో షెడ్యూల్ కులాల విద్యార్థుల ప్రిమెట్రిక్ ఉపకార వేతనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ స్కిమ్ కింద 5వ తరగతి నుండి 8వ తరగతి చదివే బాలికలకు రూ.1500 చొప్పున, బాలురకు రూ.1000 చొప్పున ప్రిమెట్రిక్ ఉపకార వేతనాలు అందించేందుకుగాను మొత్తం 787 మంది విద్యార్థులకు గాను 236 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని, అలాగే రాజీవ్ విద్యా జీవన కింద 9,10 తరగతులు చదివే బాలబాలికలకు రూ.3000 చొప్పున ప్రిమెట్రిక్ ఉపకార వేతనాలు అందించేందుకు 1003 మంది విద్యర్థులకు గాను 239 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ పూర్తి చేశారని, మిగతా విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి ఉపకార వేతనాలు పొందేందుకు వీలు కల్పించాలని ఆదేశించారు. కొత్తగా నమోదు, రెన్యువల్ చేసుకున్న విద్యార్థుల ధృవీకరణ పత్రాలను సకాలంలో పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రాయగిరి స్టేషన్ వద్ద బస్సులు ఆపాలి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*



భువనగిరి మున్సిపాలిటి పరిధిలోని రాయగిరి స్టేషన్ వద్ద రిక్వెస్ట్ బస్టాప్‌ను ఏర్పాటు చేసి ఆర్టిసి బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్, యాదగిరిగుట్ట డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతహార్ మాట్లాడుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసిన తర్వాత రాయగిరి స్టేషన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, 70 నివాస గృహాలు ఉన్నాయని తెలిపారు. అలాగే రాయగిరి స్టేషన్‌లో రైలు దిగి ప్రయాణికులు ప్రసిద్ధ క్షేత్రమైన యాదగిరిగుట్ట వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కరణం పద్మ, భువనగిరి పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ఆమెర్, వసీం, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వపురం రిజర్వాయర్‌లో నష్టపరిహారం తక్షణమే చల్లించండి

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

బస్వపురం రిజర్వాయర్‌లో భూములు, ఇల్లు కోల్పోయిన నష్టపరిహారం లభించక ఇబ్బందులు పడుతున్న తిమ్మాపురం గ్రామ ప్రజలకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని వైఎస్‌ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు ఎండి.అతహార్ పేర్కొన్నారు. సోమవారం బస్వపురం రిజర్వాయర్ పై రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రైతులు నష్టపోవద్దని 0.8 టిఎంసిలతో మంజూరైన ప్రాజెక్టు ఈ రోజు కేసిఆర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ 11.38 టిఎంసిలకు పెంచి 5 గ్రామాల ప్రజలకు నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. ఐదు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలు, నష్టపరిహారం, ఇల్లు, ఆర్ అండ్ ఆర్ ప్యాకెజి ఏవి పూర్తి అమలుపర్చడంలేదని, మార్కెట్ ధరకే భూమిని తీసుకున్నారని, ఇప్పుడు చూస్తే వాటి దరలు పెరగడం వల్ల రైతులు వేరే చోట భూములు కొనే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కరుణం పద్మ, పట్టణ అద్యక్షులు సాయినివాస్ యూత్ అద్యక్షులు ఆమెర్, అదిల్, సాయి, రేవంత్, సర్పంచ్ పిన్నం లత రాజు, ఎంపిటిసి ఉడుత శారద అంజనేయులు, మాజి సర్పంచ్ రావుల నందు, జిన్న మల్లేశ్, గణేష్ చారి, బాలయ్య, వల్దాస్ రాజు కాళబైరవ తదితరులు పాల్గొన్నారు.



## వైష్ణవి కళాశాల విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*




పట్టణంలోని శ్రీవైష్ణవి ప్రయివేట్ జూనియర్ కళాశాల బైపిసి విద్యార్థి ప్రొద్దుటూరి నమఃశివాయ నీట్ పరీక్షలో ఉత్తమ మార్కులు సంపాదించి ఎంబిబిఎస్ సీటును సురబి మెడికల్ కళాశాల సిద్దిపేటలో సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మదిరె మల్లేశం విద్యార్థికి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయిలో జరిగిన నీట్ పరీక్షల్లో సీటు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

*మోత్కూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

విద్యార్థులు ఇష్టపడి విద్యను అభ్యసించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణా నిపుణులు శివకుమార్ అన్నారు. సోమవారం లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు కస్తురిబా గాంధి పాఠశాలలో విశ్డం ఫౌండేషన్ ఆద్వర్యంలో వ్యక్తి వికాసంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శివకుమార్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో 10జిపిఏ ఎలా సాధించాలో, వత్తిడిని ఎలా అధిగమించాలో, అనుకున్న లక్ష్యాన్ని ఎలా అందుకోవాలో ఆయన వివరించారు. విద్యార్థిని విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటూ చదువును ప్రేమించాలని ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులను గౌవరించాలని వారి కన కళలు నిజం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓ.సత్యనాథ్, కెజిబివి ప్రిన్సిపాల్ సిహెచ్ యాదమ్మ, విశ్డం ఫౌండేషన్ ఆర్గనైజర్స్ సూదగాని అంజనేయులు, ఎండి.ఆరీఫ్, ఉపాద్యాయులు కోమటి మత్స్యగిరి, పోలెపాక కృష్ణ, నిలిగొండ సైదులు, ఎండి.రఫి, రవిచందర్, ప్రతాప్, నర్సయ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు స్పందన

*బొమ్మలరామారం, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

ప్రభాతవార్తలో ముద్రించిన రాళ్లసొమ్ముపై కన్నేసిన రాబందులు అనే శీర్షికకు మైనింగ్ అదికారులు స్పందించి సోమవారం మండలంలోని రంగాపూర్, అంకిరెడ్డిపల్లి చౌరస్తాలో లారీలను తనిఖీలు చేయగా మైనింగ్ కట్టక, సరైన పత్రాలు లేక 10 లారీలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు

## అమీన్ మెమన్ ఆద్వర్యంలో గందం ఊరేగింపు

*భువనగిరి, డిసెంబర్ 05 ప్రభాతవార్త :*

పట్టణంలోని దర్గా అజ్రత్‌షా మహ్మద్ సిరాజుల్ ఔలియా ఖాద్రి అజ్రత్ షా మహ్మత్ కుతూబుద్దిన్ ఔలియా ఖాద్రి గందం ఊరేగింపు గంజ్ మసీద్ నుండి మతావలి అమీన్ మేమన్ ఆద్వర్యంలో ధర్గాపై పూలమాల వేసి చద్దర్ గందం సమర్పించారు. ఈ సందర్భంగా మాతవలి అమీన్ మేమన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగ ఈసారి కూడా గందం ఊరేగింపు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఫాతేహా అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాజా బసీరుద్దిన్, అనీఫ్ మేమన్, యూసుఫ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టిసారించాలి

**మోత్కూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

రైతులందరూ పంట మార్పిడి చేస్తూ ఆయిల్ ఫామ్ పంటను ఎంపి చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణరెడ్డి తెలిపారు. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో మోత్కూర్ మండల పరిధిలోని పాటిమట్ల, దత్తప్పగూడెం గ్రామాల్లో, అనాజిపురం రైతువేదికల్లో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కంచర్ల రామకృష్ణారెడ్డి, మాట్లాడుతూ నేల ప్రాముఖ్యత, భూసార పరీక్షల ఆవష్యకత గురించి వివరించారు. రైతులు పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ ఫామ్ సాగును చేయాలని ఆయన కోరారు. మండల వ్యవసాయ అధికారి స్వప్న మాట్లాడుతూ జీవన ఎరువులు, పచ్చిరొట్టె ఎరువుల వాడకం మరియు భూసార పరిక్షల ఆదారంగా ఎరువుల వాడకం గురించి క్షున్నంగా వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ మాట్లాడుతూ భూసార పరీక్షకు అవసరమైన మట్టి నమూనాలు సేకరించు విధానాని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు పద్మ, పాటిమట్ల సర్పంచ్ మల్లేశం, నాగయ్య, కోఆర్డినేటర్లు




కోటిలింగం, సత్తయ్య, ప్రధానోపాద్యాయులు అగ్గిరాములు, వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు, శివప్రసాద్, ఆయిల్‌ఫామ్ కోఆర్డినేటర్ ప్రవీణ్, మమత, రైతులు శ్రీనివాస్, వేణు, లింగయ్య, సోమిరెడ్డి, సంజీవరెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పోరాట స్పూర్తితో రైతాంగ సమస్యలపై ఉద్యమిద్దాం

**మోత్కూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

నరేంద్రమోడి కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా దుర్మార్గమైన మూడు నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాట స్పూర్తితో రైతాంగ సమస్యలపై ఉద్యమిద్దామని అఖిల భారత కిసాన్ సభ జాతీయ సహాయ కార్యదర్శి పి.కృష్ణప్రసాద్ అన్నారు. ఆల్ఇండియా 35వ జాతీయ మహాసభల సందర్భంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్థూపం కడవెండి నుండి మొదలైన అమరవీరుల జ్యోతి యాత్ర మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చిన సందర్భంగా పి.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 16 వరకు కెరళలోని త్రిశూల్‌లో జరిగే 35వ జాతీయ కిసాన్ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మోత్కూర్ పట్టణం బిక్కేరు బ్రిడ్జి నుండి బైక్ ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అద్యక్షులు పోతినేని సుదర్శన్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మాటూరి బాల్‌రాజ్ గౌడ్, బొంగు రాంబాబు, ఎస్.రమేష్,



సిపిఐ రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ళ యాదిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు బొల్లు యాదగిరి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, సిపిఎం పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, బొడ్డుపల్లి వెంకటేశ్, సిఐటియు నాయకులు కూరెళ్ల నర్సింహ, బోయిన ఆనంద్, వేముల బిక్షం, కందాడి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని కలిసిన కొండమడుగు నాయకులు

**బీబీనగర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**



కొండమడుగు గ్రామానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిశారు. ఇటీవల కొండమడుగు కంటమహేశ్వరస్వామి దేవస్థాన కమిటి చైర్మన్‌గా ఎన్నికైన బండమీది జంగయ్య గౌడ్‌ను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్యెల్యేను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర అయిలయ్య, గ్రామ శాఖ అద్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్, మాజి జెడ్పిటిసి బాషబోయిన పెంటయ్య, మాజి ఎంపిటిసి ఏశం ముత్యాలు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి.అబీద్ అలీ, చిన్నగల్ల అశోక్, పెంటబోయిన వేణు తదితరులు ఉన్నారు.

# ఫ్యాన్‌కు ఉరివేసుకుని మహిళ మృతి

**మోత్కూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన గుండు అండాలు(41) కడుపులో తీవ్ర అల్సర్ నొప్పితో బాధపడుతూ మానసిక వత్తిడికి గురై ఆదివారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు తండ్రి తెలిపిన వివరాల ప్రకారం కడుపు నొప్పితో తీవ్ర బాధపడుతూ శ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తండ్రి గొరిపల్లి యాదిరెడ్డి ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మోత్కూర్ ఎసై జానకీరాంరెడ్డి కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# అయ్యప్పస్వామి మహా పడిపూజ

**మోటకొండూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అయ్యప్ప సన్నిదానంలో మానెగల్ల విక్రం 12వ పాదం గురుస్వామి ఆద్వర్యంలో అయ్యస్వామి మహా పడిపూజ సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, దొంతిరి నర్సింహరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి భజనలతో మారుమోగించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ రాజు, బుగ్గ శ్రీశైలం, వెంకట్ మల్లేశ్ యాదవ్, నాగేశ్వర్‌రావు, లోడె మల్లేశ్, కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, సదాశివుడు, బచ్చ శ్రీశైలం, వంగపల్లి మహేందర్, రత్నం రాజు, వంశీదర్‌రాజు, అనంతుల నవీన్‌రెడ్డి, కుంటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మృతిక నేల దినోత్సవం

**మోటకొండూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని రైతువేధిక క్లస్టర్‌లో ప్రపంచ మృతిక నేల దినోత్సవం సందర్భంగా రైతులకు మండల వ్యవసాయ అధికారిణి సుబ్బూరి సుజాత సోమవారం మట్టి నమూనా సేవకరణ, నేల యొక్క సారం, పోషకాల ప్రాముఖ్యత, ఎరువుల యాజమాన్యం, నేలలోని సూక్ష్మజీవుల ప్రాముఖ్యత, జీవన ఎరువుల ప్రాముఖ్యత, పచ్చికొట్టె ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైళ్ళ ఇంధిరా, జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, రానువు నర్సింహారావు, యాదగిరి, మల్గ వెంకటేశ్, బాల్ద సిద్దులు పైళ్ల బంగారు రెడ్డి, సింగిరెడి నర్సిరెడ్డి, చిన్నబత్తిని బాలస్వామి, పన్నాల నవీన్‌రెడ్డి, వీరమల్లేశ్, రైతులు, ఏఈఓ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మృత్తిక దినోత్సవంపై రైతులకు అవగాహన



**అడ్డగూడూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

ప్రపంచ వృత్తిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రైతువేధికలో వృత్తిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా నేల యొక్క ప్రాముఖ్యత గురించి వృత్తికపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి అరుణకుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యంగా ఉంటేనే మనకు పంట బాగా పండుతుందని, రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేసుకోవడం ద్వారా మృత్తిక యొక్క విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శనాల అంజయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ తీపిరెడ్డి మేగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి దయాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గీత పనివారల సంఘం మహాసభను జయప్రదం చేయండి

**మోటకొండూర్, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**



గీత పనివారల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గోడ పత్రికను ఆవిష్కరించారు. బొలగాని సత్యనారాయణ, గాదగాని మాణిక్యం, గాజుల బాల్‌రాజు, తండ రంగయ్య, గడ్డం అంజయ్య, వంగాల మల్లేశ్, రాములు, తండ కృష్ణ, ఉప్పలయ్య, వెంకటయ్య, శ్రీను, చంద్రయ్య, జహంగీర్ ు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త వంగాల బాల్‌నర్సయ్య వర్ధంతి

**వలిగొండ, డిసెంబర్ 05 ప్రభాతవార్త :**

మండలంలోని నెమెలికాల్వ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వంగాల బాల్‌నర్సయ్య గౌడ్ వర్ధంతిని వంగాల వెంకన్న గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్నా ఆయన విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ బాల్‌నర్సయ్య గౌడ్ గ్రామానికి, మండలానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వంగాల బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు గూడూరు శివకాంత్‌రెడ్డి, మద్దెల సందీప్, వంగాల వాసు, వంగాల రోహిత్, వంగాల బాల్‌రాజ్, రేగు మల్లేశం, వంగాల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## శభరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*
పురపాలక కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు సోమవారం శభరికి బయలుదేరారు. పురపాలక కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో గురుస్వామి గుండు శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడి కట్టి శబరి యాత్రకు బయలుదేరారు. బయలుదేరినవారిలో రాపోలు శ్రీనివాస్, పాలాది యాదగిరి, సూరెపల్లి భూషన్, మంగపల్లి రమేష్, కుడికాల రాంనర్సింహ, పాలాది సాయి, గంజి రాందాస్ తదితరులు ఉన్నారు.

## సాధనాసురుల ప్రదర్శణ

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*
పురపాలక కేంద్రంలో సోమవారం పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సభావేధిక పై చల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ శిశ్య బృందంతో సాధనాసురుల ప్రదర్శణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడ నమ్మకాలపై అపోహలు వదలాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్, చేనేత టై అండ్ డై అధ్యక్షులు తడక రమేష్, పద్మశాలి మహాజన సంఘం ఉపాధ్యక్షులు అంకం మురళి, గ్రామ ప్రజలు, వివిద పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*
విద్యార్థినీలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ సీనియర్ కోఆర్డినేటర్ చంద్ర అన్నారు. పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఎన్ఎస్ఎస్ 1,2 యునిట్ల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపరిచితుల పట్ల విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సంధ్య, ప్రిన్సిపాల్ విజయబాస్కర్‌రెడ్డి, సాయివర్ధన్, జ్యోతి తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

*భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*
వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై సైదిరెడ్డి అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నుండి గాంధి విగ్రహం వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయినందున వాహనదారులు రోడ్డుపై పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపకూడదని త్రిబుల్ రైడింగ్ చేసినా వాహనదారులకు జరిమాన విధించబడుతుందన్నారు. షాప్ యాజమాన్యాలపై కూడా చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినవారిపై జరిమానాలు విధించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

*వలిగొండ, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*



సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని షీ టీం సభ్యులు అలీముద్దీన్, నాగలక్ష్మిలు అన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ డివిజన్ షీటీం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వర్కుట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అఫీద్ అహ్మద్, ఉపాధ్యాయులు పి.మహేశ్వర్, శ్రీనివాస్, సంతోష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత పనుల పైసలే రాలేదు కానీ ఇంకా కొత్త పనులు చేయాలా

### అప్పులు తెచ్చి పనులు చేశాం.. మిత్తీలు కట్టలేకపోతున్నాం

### సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించిన సర్పంచ్‌లు

*బొమ్మలరామారం, డిసెంబర్ 05 (ప్రభాతవార్త :*
పాత పనుల పైసలే రాలేదుకానీ కొత్త పనులు చేయాలా అని గ్రామ సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశంలో ప్రశ్నించారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్‌లు తీర్మాణంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతీ గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని తీర్మాణం చేయడంతో సర్పంచ్‌లు గతంలో చేసిన స్మశానవాటిక, డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాల సంబంధించిన పనులు, వాటి పైసలు ఇంకా రాలేదు కానీ కొత్త పనులు చేయమంటారా అని ప్రశ్నించారు. పాత పనులకే మిగతా సర ్పంచ్‌తో పోటీ పడి తమ గ్రామంలో అభివృద్ధి కొరకు అప్పులు చెత్తిచెట్టామని వాటికి వడ్డీలు కట్టలేక చచ్చిపోతున్నామని బిల్లులు త్వరగా వస్తే తమ సమస్య పరిష్కరించడంతో పాటు కొత్త పనులు ప్రారంభించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎంపిపి, జిల్లా పరిషత్ చైర్మన్‌లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే బిల్లులు మంజూరు చేసేలా చూడాలన్నారు. కెకె తండ సర్పంచ్, రాంలింగంపల్లి ఎంపిటిసి గ్రామకంఠం భూముల్లో కొత్త ఇండ్ల నిర్మాణానికి సెక్రెటరీ పర్మిషన్ ఇవ్వడంలేదని ప్రశ్నించగా ఎంపిఓ వెంకటేశ్వర్లు సమాదానం ఇస్తూ సరైన పత్రాలు లేని ఇండ్లకు కట్టుకోవడానికి అనుమతిలేదని, సరైన పత్రాలు ఉంటే తమకు దరఖాస్తు చేసుకోవాలని




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బానోతు సరిత, పిఏసిఎస్ చైర్మన్ గూడె బాల్‌నర్సింహ యాదవ్, వైస్ ఎంపిపి గొడుగు శోభ చంద్రమౌళి, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిద శాఖల అధికారులు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సేంద్రీయ పద్దతులతో భూసారాన్ని కాపాడుకోవాలి

*కేతేపల్లి ,05, డిసెంబర్,(ప్రభాతవార్త:*
ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోమవారం కేతేపల్లి రైతువేదిక నందు మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సమావేశం ఏర్పాటుచేసి భూసార పరిరక్షణపై, అవలంభించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంఎవో పాల్గొని రైతులకు మానవకోటి మనుగడకు ఆధారం అయిననేల ప్రత్యేకతను వివరించారు. విచక్షణారహితంగా వాడుతున్న ఎరువుల వల్ల భూసారం క్షీణించిపోతుందనిఅన్నారు. సేంద్రీయ పద్ధతులను అవలంబించి ఆరోగ్యకరమైన పంటలు పండించాలని తెలిపారు. కేతేపల్లి మండల పరిధిలో



పిఎం కిసాన్ ద్వారాలబ్ది పొందుతున్న రైతుందరూ తప్పనిసరిగా ఈ కెవైసీ చేయించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వివిద గ్రామాల రైతులు, రైతుబంధు సమితి సభ్యులు చిరంజీవి, ఏఈవో బాలరాజు, బాయర్‌కంపెనీ మేనేజర్ లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షపార్టీల అసత్య ఆరోపణలు

*నాగార్జునసాగర్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త:*
సీఎం కెసిఆర్ నాయకత్వంలో నందికొండ అభివృద్ధికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 9కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఆరోపించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో చేపడుతున్న సిసిరోడ్ల పనులను సోమవారం పరిశీలించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సిసిరోడ్లు వేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాబోవు ఎన్నికలలో ఓట్లు పడవు అన్న ఉద్దేశ్యంతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఇంక మీదట అభివృద్ధి పనులకు ఆంటకం కలిగిస్తే మున్సిపాలిటీ ప్రజలు, మహిళలు తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఇకనైనా అవాకులు చవాకులు బందచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు కావాలన్నా మంత్రి గౌరవనీయులు గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మంద రఘువీర్, కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, రమేష్‌జి, మంగతనాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణాధ్యక్షుడు రమావత్ మోహన్‌నాయక్, ఎస్‌సి జిల్లా నాయకులు ఆదాసు విక్రమ్, ఏఈ సురేష్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నందికొండ మున్సిపాలిటీలో నాణ్యతలేని రోడ్లు

*నాగార్జునసాగర్, డిసెంబర్ 5 (ప్రభాతవార్త:*
నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని జరుగుతున్నటువంటి 9కోట్ల రూపాయల రోడ్ల పనులను కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా జరుగుతుంది అని స్థానిక కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ



ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వేస్తున్నటువంటి రోడ్ల వద్ద ఒక ప్రభుత్వ అధికారి లేకుండా ఎటువంటి పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా హైజాక్స్ యొక్క క్యాలిబరేషన్ సర్టిఫికేట్స్ కూడా లేకుండా



రోడ్లు వేస్తున్నారు. నీటిపైపులైన్లు, డ్రైనేజ్ పైప్‌లైన్‌ను ధ్వంసం చేస్తూ వాటి మరమ్మత్తు భారాన్ని ప్రజల మీద వేస్తున్నారు. ఇప్పటి వరకు వేసిన సిసిరోడ్‌ని ఒక ప్రభుత్వ అధికారి కూడా పర్యవేక్షించలేదు. కావున ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించిన సరైన ప్రమాణాలు పాటించి సిసిరోడ్ల పనులు చేయాలి అన్నారు. లేని యెడల హ్యూమన్ రైట్ కమీషనర్ ఆశ్రయిస్తాం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

## తరగతి గదిలోనే భావిశాస్త్రసవేత్తలు తయారవుతారు : జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక

**- పేటలో ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన**

**- 518 ఉపకరణాలను ప్రదర్శించిన 800 మంది విద్యార్థులు**



*సూర్యాపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

భావి శాస్త్రవేత్తలు ఎక్కడో లేరని తరగతి గదిలో విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తే ప్రతి విద్యార్థి భావి శాస్త్రవేత్త అవుతాడని సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు అన్నారు. ఈ నెల 5,6,7, తేదీల్లో నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం స్థానిక ఏవియం పాఠశాలలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. నేడు యువత గొప్ప స్థానంలో ఉన్నారంటే ఆ గొప్పతనం ఉపాధ్యాయులదే అన్నారు. ఉపాధ్యాయులు తమ పిల్లలను సైతం వదిలి తరగతి గదిలో పిల్లలే తమ పిల్లలుగా భావించి వారి భవిష్యత్తు కోసం పరితపిస్తారని పేర్కొన్నారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తమ మేధాశక్తిని ప్రదర్శించేందుకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడం అభినందనీయమన్నారు. గురువులచే శిక్షణ పొందిన విద్యార్థుల తెలివితేటలు రాష్ట్రానికి దేశానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో జిల్లాలోని ప్రతి పాఠశాలకు సైన్స్ పరికరాలు అందించామని ఇంకా ఏ పాఠశాలకైనా అవసరం ఉంటే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ విద్య వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందన్నారు ఇన్నోవేషన్, నూతన ఆవిష్కరణల ఏర్పాటులో మన రాష్ట్రం దేశంలో టాప్ ఫైవ్ లో ఉందని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు డాక్టర్ అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, జగదీష్ చంద్రబోస్ ను స్ఫూర్తిగా తీసుకొని భావి శాస్త్రవేత్తలుగా తయారు కావాలన్నారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించే ప్రదర్శనలను ప్రతి ఒక్కరు తిలకించి విద్యార్థులను అభినందించి ప్రోత్సహించాలన్నారు. అలాగే మూడు రోజుల పాటు జరిగే సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శనలను ప్రదర్శించేందుకు వచ్చిన విద్యార్థులు తిలకించేందుకు వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రదర్శన కమిటీలకు కలెక్టర్ సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువులచే శిక్షణ పొందిన విద్యార్థులు పెద్ద ఎత్తున సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. విద్య బాగా ఉంటేనే ఏదైనా సాధిస్తామని ముఖ్య మంత్రి కేసీఆర్ నమ్మి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించుకునే సైన్స్ పండుగకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు 518 ప్రదర్శనలు తీసుకొచ్చి ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో 50 ఇన్స్పైర్ అవార్డులకు, రాష్ట్రస్థాయికి జూనియర్స్ నుంచి ఏడు, సీనియర్స్ నుంచి ఏడు ప్రదర్శనలను జ్యూరీ మెంబర్స్ పర్యవేక్షించి పరిశీలించి ఎంపిక చేస్తారన్నారు. ఈ విద్య వైజ్ఞానిక ప్రదర్శనకు సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించి అభినందించారు. అంతకు ముందు బతుకమ్మ ఆట పాటలు,డప్పు చప్పులు, కోలాట నృత్యలతో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్, డిఇఒ అశోక్, ఎడి శైలజ,వ్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీళా మహదేవ్, వాసుదేవ్, సైన్స్ ఎగ్జిబిషన్ కన్వీనర్ శత్రు నాయక్, కన్వీనర్లు ఎన్ రవి, గోపాల్ రావు, సలీం షరీఫ్, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు మారం లింగారెడ్డి, ట్రస్మా అధ్యక్షులు కోటిరెడ్డి, రస్మా అధ్యక్షులు వెంపటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో 8న జరుగు విద్యార్ధి యువజన పోరు యాత్రను విజయవంతం చేయాలి



*తుంగతుర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలో డిసెంబర్ 8 బీసీ విద్యార్థి యువజన పోరు యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాం ప్రబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల యువజన పోరు యాత్ర గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. చదువుల కోసం సామాజిక న్యాయ సాధన కోసం పాలమూరు నుండి పట్నం వరకు 33 జిల్లాలు 80 నియోజకవర్గాలలో డిసెంబర్ 2 నుండి జనవరి 8 వరకు బీసీ విద్యార్థి యువజన పోరు యాత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు, అందులో భాగంగానే ఈనెల 8న సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన పోరు యాత్ర జరుగుతుందని అన్నారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం వలన విద్యార్థులు మానసిక ఆవేదనకు గురి అవుతున్నారని అన్నారు. వృత్తివిద్య కోర్సులైన ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంబిబిఎస్, చదివే బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజులు ఇవ్వడం లేదని ,ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఎన్ని వేల ర్యాంకులు వచ్చినా ట్యూషన్ ఫీజులు ఎంత ఉంటే అంత చెల్లిస్తున్న ప్రభుత్వం బీసీ విద్యార్థులకు మాత్రం పదివేల ర్యాంకు నిబంధన పెట్టింది. దీనితో పేద విద్యార్థులు చదువులకు ఫీజులు కట్టలేక, చదువుకొనలేక మధ్యలోనే చదువు మానుకుంటున్నారని అన్నారు. ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కామన్ ఫీజును 35వేల నుండి 45 వేలకు పెంచింది, పెంచిన కామన్ ఫీజు ప్రకారం ఫీజు రియంబర్స్మెంట్ పెంచడం లేదన్నారు . పెరిగిన ఫీజులు ప్రభుత్వమే భరించాలని, విద్యార్థులకు తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువకులు, బిసి శ్రేణులు,విద్యార్థి యువజన పోరు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాసాని శ్యామ్ యాదవ్ విద్యార్థి సంఘం మండల నాయకులు మామిడి అఖిల్, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి లింగయ్య, నాయకులు వంగరి బ్రహ్మం, సోమకృష,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మృత్తిక నేల దినోత్సవం

*మద్దిరాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవం జరుపుకుంటున్నారు అని ఏఈఓ రాకేష్ అన్నారు మండల పరిధిలోని గోరంట్ల గ్రామ రైతు వేదిక లో నిర్వహించిన రైతు సదస్సు లో పాల్గొని మాట్లాడారు మనమందరం స్వతంత్ర దినోత్సవం వాలెంటెన్స్ దినోత్సవం తెలుసు కానీ ప్రపంచ దినోత్సవం ఒకటి ఉన్నదని తెలియదు ఎందుకంటే దీని గురించి ఇంతగా ప్రచారం జరగడం లేదు కానీ ఇది ముఖ్యమైనది మనం జీవించేందుకు నేల కావాలి ఆహారం పండించేందుకు నేల కావాలి నేల లేనిదే మనం లేము అని అన్నారు అలాంటి నేలకు మనం తగిన ప్రాధాన్యం ఇస్తున్నామా నేలను పట్టించుకుంటున్నామా అనేది నేటి ప్రశ్న అని ప్రపంచమంతా ఇదే పరిస్థితి మనుషులు నేల నుండి అన్ని పొందుతున్నారు కానీ ఆ నీళ్లను నాశనం చేస్తున్నారు భూ కాలుష్యం, పురుగుల మందులు, యుద్ధాలు ఇలా ఎన్నో అంశాలతో నేలను పనికిరాకుండా చేస్తున్నాయని అన్నారు కూర్చున్న కొమ్మని నరుక్కోవడం అంటే ఇదే కదా ఈ సమస్యను ప్రస్తావించేందుకు ఉన్నదే ప్రపంచ నేల దినోత్సవం అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దామర్ల వెంకన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, ఉప సర్పంచ్ అంగిరేకుల వెంకన్న, గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ చందసాని శంకరయ్య, ఏసిఎస్ డైరెక్టర్ బద్దం సంజీవరెడ్డి, పోలోజు సైదులు, అంగిరేకుల సోమ నరసయ్య, తాళ్లపల్లి లింగయ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా శివ స్వాముల ఇరుముళ్ళు

*మద్దిరాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో శివ స్వాముల ఇరుముల్లో మహోత్సవం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వామి కోడూరు పాపయ్య శర్మ, బ్రహ్మ దేవర శేఖర్, లింగంపల్లి సుధాకర్, శ్రీశైలం, వెంకన్న గురుస్వాములు శివ స్వాములకు ఇరుముళ్ళు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అనేక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిట్టలగూడెం గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

*రాజపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



రాజపేట మండల పరిధిలోని నెమిల గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన పిట్టలగూడెం గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. సుమారుగా 400 జనాభా కలిగియున్న 60 ఎస్టి కుటుంబాలు ఆవాసాలు ఏర్పరచుకొని జీవనం సంసాగిస్తున్న కుటుంబాలు రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవల కాలంలో పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళల శిషు మరణాలు సంభవించాయి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కలెక్టర్ జోక్యం చేసుకొని పిట్టలగూడెం గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్నాతో దారి సమస్య పరిష్కారం

*రాజాపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త*



రాజపేట మండలంలోని పిట్టలగూడెం వారికి గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం లేదని బిజెపి మద్దతివ్వగా ధర్నా నిర్వహించగా ఈ విషయమై సోమవారం గ్రామంలో వెళ్లి విచారణ చేసిన తహసీల్దార్ ,రహదారికి అభ్యంతరం తెలిపిన వారిని ఒప్పించి, రహదారి సరి చేయుటకు ఉన్న ఆటంకాలను తొలగించారు. దీనితో ఇట్టి సమస్యను పరిష్కరించడం జరిగినదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, జడ్పిటిసి అ్త. గోపాల్ , సందిల భాస్కర్ గౌడ్, రమిండ్ల నరేందర్, గుంటి కృష్ణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద జేఏసీ రిలే దీక్ష

*రాజాపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త*

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల పరిపాలనసౌలభ్యంమేరకు గెజిట్ ను విడుదలచేయలని కోరుతు 118 వ రోజు సోమవారం చుట్టుఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో బల్లకౌసల్య, బింగిరమేష్, చల్లురిచిన్నపోచయ్య కలకుంట్ల కొమురయ్య, ఎదునూరిప్రభాకర్ ,నల్లనగేష్, తుంగబాలరాజు, భోగరాజు, బల్లదేవాదాసు, బంధిలయాదగిరి, గంధమళ్లవెంకటేశం, బుడిగెలక్ష్మినర్స్, సీసా శ్రీపతి, కటకంనగేష్,మరబోయినసోమయ్య,గడ్డంమంకయ్య, వడ్లకొండ మధు, గొర్రెంకాలమల్లేశం,చెన్ననర్సింగరావు,.కటకంనగేష్, బండరీరాజు ,పాముసత్తయ్య, ఆడెపుశ్రీశేలం, మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.